1

నవతెలంగాణ

నల్లగొండ

బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

శాంత కుమారికి డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు డి రవీందర్ మార్గదర్శకత్వం లో "నియోడియం గెడలోనియం లను నికెల్ నిఖిల్- జింక్ ఫెరైట్ల సంయోగం చెందిన నానో ఫర్ రైట్ల ధర్మాలు" అనే అంశంపై చేసిన తన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎంజీయూ అధ్యాపకురాలు శాంతకుమారి డాక్టరేట్ పట్టా పొందారు. తమ సహాధ్యాపకురాలు డాక్టరేట్ అందుకోవడం పట్ల సహచర అధ్యాపకులు డా సత్తిరెడ్డి, మిత్రులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

నెట్ బాల్ లో ఇండియన్ ఒలంపిక్స్‌కు ఎంపికైన సాగర్ యువకులు

నవతెలంగాణ -నాగార్జునసాగర్



నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్)కి నాగార్జునసాగర్ కు చెందిన సంయుత్ నాయుడు, ధనుష్ వెంకట్ నాయక్ లు ఎంపిక అయ్యారు . వీరు రెండు వారాలుగా మహబూబ్ నగర్ లో గల ఇండోర్ స్టేడియంలో జరిగిన క్యాంపులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఇండియన్ ఒలంపిక్స్ కు ఎంపిక అయ్యారు .వీరు ఈ నెల 6 తారీకు నుంచి 15 తారీకు వరకు ఉత్తరాఖండ్ లో జరిగే నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్)కి వెళ్ళనున్నారు . ఈ సందర్భంగా నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్ ఎంపికైన వారిని అభినందించారు.

గ్రామీణ మహిళలు.. జాతీయస్థాయి వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- మార్కెటింగ్ కోసం అవసరమైన మద్దతు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నల్లగొండలో మినీ సరస్ ఫెయిర్ ప్రారంభం



నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ స్వయం సహాయ సంఘాల మహిళలు జాతీయ స్థాయి వ్యాపార వెత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన మద్దతు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం సహాయ మహిళా సంఘాలు తయారు చేసిన చేనేత, హస్త కళల, ఆహార ఉత్పత్తుల ప్రదర్శన 'మిని సరస్ ఫెయిర్ 2025' ఆమె ప్రారంభించారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో తొలిసారి నల్గొండ లో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా సంఘాల కోసం సరస్ ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్ని సోషల్ మీడియా, అమెజాన్ లాంటి ఆన్ లైన్ మార్కెట్ లో కూడా మార్కెటింగ్ చేయాలని సూచించారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన అనేక సంస్థలు ఆ తర్వాత నాణ్యత, మార్కెటింగ్ తో పెద్ద కార్పొరేట్ కంపెనీలుగా ఎదిగాయని ఉదాహరణలతో వివరించారు . అందుకోసం అవసరమైన అన్ని రకాల మద్దతు జిల్లా యంత్రాంగం నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. సాధారణ ప్రజలతోపాటు ప్రభుత్వ సిబ్బంది, అధికారులు కూడా మినీ సరస్ సందర్శించి ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ఉత్పత్తులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రదర్శనలో ఉన్న స్టాళ్లను సందర్శించి వివారాలు అడగడంతో పాటు ఉత్పత్తులు కొనుగోలు చేసి మహిళా సంఘాల ప్రతినిధులను ఉత్సాహ పరిచారు. పేదరిక నిర్మూలన సంస్థ డైరెక్టర్ పి డబ్ల్యూ . జాన్సన్ మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ జిల్లా గ్రామీణ మహిళా సంఘాలు అభివృద్ధిలో ముందు ఉన్నాయని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో మాత్రమే నిర్వహించే సరస్ ప్రదర్శనను తొలిసారి నల్గొండ లో ఏర్పాటు చేయడం పట్ల ఆయన జిల్లా అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు జి. కోటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణ వేణి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎస్.పద్మ , పరిశ్రమల శాఖ జీఎం వి.కోటేశ్వర రావు, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 8 వరకు సరస్ ప్రదర్శన

గ్రామీణ మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన ఈ నెల 8 వ తేదీ వరకు టీటీడీ కల్యాణ మండపంలో కొనసాగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 9.30 నుంచి రాత్రి 9.30 వరకు ప్రదర్శన ఉంటుందని వెల్లడించారు. వందకు పైగా స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి రోజూ సాయంత్రం సందర్శకుల కోసం కళా ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు.

సీసీ కెమెరా లేకుండా ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

- పరీక్షలకు 12355 మంది విద్యార్థులు

నవతెలంగాణ -మిర్యాలగూడ టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదువుతున్న సైన్స్ విద్యార్థులకు ఈ నెల మూడో తేదీ నుండి ప్రయోగపరీక్షలు ప్రారంభమైనాయి . పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 17374 మంది సైన్స్ ఒకేషనల్ ఆ విద్యార్థులు హాజరుకారున్నారు. ఈ పరీక్షలు జిల్లావ్యాప్తంగా 94 కేంద్రాలలో జనరల్ 14 కేంద్రాలలో ఒకేషనల్ పరీక్షలు జరుగుతున్నాయి. మూడు విడుదలగా ఈ పరీక్షను నిర్వహించనున్నారు. మొదటి విడత ఈ నెల 3 నుండి 7 వరకు 32 కేంద్రాల్లో జనరల్ 12 కేంద్రాలలో ఒకేషనల్ జరుగుతున్నాయి. రెండో విడత ఎనిమిదో తేదీ నుండి 12వ తేదీ వరకు 31 కేంద్రాల్లో జనరల్ 22 కేంద్రాలలో ఒకేషనల్ పరీక్షలు. మూడో విడత 13వ తేదీ నుండి 21వ తేదీ వరకు 31 కేంద్రాలలో జనరల్ పది కేంద్రాలలో ఒకేషనల్ పరిచయం జరగనున్నాయి.

సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం : ఆర్ఐఓ

జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలన్నింటిలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా డిఐఈఓ దస్రు నాయక్ తెలిపారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాలను తాము స్వయంగా సందర్శిస్తున్నామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యుత్తు. రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ అధికారులతో చర్చ మన్నారు. పరీక్ష సమయానికి విద్యార్థులకు పరిష కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వివిధ బృందాలు జిల్లావ్యాప్తంగా పర్యటిస్తున్నా రాని తెలిపారు.

క్యాన్సర్ రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు ఏర్పాటులో ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

క్యాన్సర్ రోగులకు మెరుగైన సేవలు అందిచాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు మంగళవారం మండలంలోని వెంకటాద్రి పాలెం లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటును, బోధిధర్మ బయో ఎంజైమ్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో న్యాచురల్ బయో ఎంజైమ్ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధిధర్మ ఆయుర్వేద పీఠం డాక్టర్ పండిట్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు నిరంతరం సేవ చేయడమే లక్ష్యంగా బయో ఎంజైమ్ ద్వారా ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.ఆయుర్వేదము మందులతో ఎంత మొండిరోగానన్న తగ్గించుకోవచ్చు అన్నారు. ఆయుర్వేదం అనేది పురాతన వైద్యము ఆయుర్వేద వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు అన్నారు. ఈ అవకాశాన్ని క్యాన్సర్ రోగులు వారి బంధుమిత్రులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్ గుప్తా, డిసిఎంఎస్ జిల్లా మాజీ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ జెడ్పిటిసి అంగోతులు లలిత హాథిరాం, మాజీ డిసిసిబి డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు వనం మదన్మోహన్, బి ఎం ఎస్ డాక్టర్ సుప్రియ, బయో ఎంజైమ్ పీఠం ఎండి కొండా మాధవి, డాక్టర్ మునీర్, మాజీ సర్పంచులు గడగోజు ఏడుకొండలు, చింతల వెంకటేశ్వర్లు, కీర్తి సంతోష్ రాజ్ , భీష్మ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా 10న ధర్నాజయప్రదం చేయండి



ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పెట్టుబడి దారులుకు దోచిపెట్టి పేద ప్రజలకు వ్యతిరేక రేఖమైన బడ్జెట్ కు నిరసనగా ఈ నెల 10న ఇందిరపార్క్ హైదరాబాద్ లో జరిగే నిరసన ధర్నా ను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఆ సంఘం పట్టణ కమిటీ సమావేశం నుస్రత్ అధ్యక్షతన సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఇది మహిళా సంక్షేమ బడ్జెట్ కాదు కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ సబ్ కా వికాస్ అని చెప్తున్నారని, మహిళలకు మేలు జరిగే బడ్జెట్ కాదని అన్నారు. మహిళా సంక్షేమానికి, ప్రజలు సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గించారు. దీన్నిబట్టి చూస్తే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల, మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. జెండర్ బడ్జెట్ సంబంధించిన కేటాయింపులు తక్కువగా ఉన్నాయన్నారు. మహిళా శిశు సంక్షేమానికి మొత్తం బడ్జెట్ 0.53శాతం మాత్రమే కేటాయించారన్నారు. పీఎం ఆవాస్ యోజన పథకం కింద తప్ప ఏ స్కూలుకు కేటాయింపులు పెంచలేదని మహిళలపై హింసకు వ్యతిరేకంగా వారి పునరావాసానికి సంబంధించిన కేటాయింపులో 50 శాతం వరకు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఐదు సంవత్సరంలోపు పిల్లలు పౌష్టికాహారం లోపంతో చనిపోతున్నారని గర్భిణులలో కూడా రక్తహీనత ఉందని అన్నారు. పౌష్టికాహారం సంబంధించిన బడ్జెట్లో ఆహార సబ్సిడీలో 2023-24 కంటే 8394 కోట్లు తగ్గించారన్నారు. 10న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి మాట్లాడుతూ నిత్యం మహిళలపై జరుగుతున్న హత్యలు హత్యాచారాల గురించి ఈ సమావేశంలో చర్చిస్తూ ఐద్వా మహిళలకు ఎల్లవేళలా తోడు ఉంటుందన్నారు. ముఖ్యంగా మహిళలు విద్యార్థి యువకులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై ఎలాంటి ప్రతిపాదనలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల ఉమారాణి,కుంభం లక్ష్మమ్మ, నుస్రత్ ఉన్నిస్సా,చినపాక మంజుల,బోరుగొండ్ల నాగమణి అస్మా, ఆండాళ్ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన మస్జిద్ సరాయే మీరాలం పదవీకాలం

- రంజాన్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి
- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు మస్జిద్ ముసల్లియాన్ వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని పురాతన, వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉన్న సరాయే మీరాలం మస్జిద్ కమిటీ పదవీ కాలం గతేడాది నవంబర్ 16న ముగిసిందని, అప్పటి నుండి ఆలనా పాలన చూడాల్సిన బాధ్యత వక్ఫ్ బోర్డుదనని, బోర్డు తరపున ప్రతినిధిని నియమించలేదు. రంజాన్ ఉపవాసాల మాసం మార్చి ఒకటి నుండి ప్రారంభం అవుతుందన్నారు. మస్జిద్ కు సున్నం వేసే పనులు, నీటి సరఫరా, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఇందుకు బాధ్యులెవరు లేకపోవడంతో నిర్వహణ కష్టం అవుతుంది. ఈ మేరకు మిర్యాలగూడ డివిజన్ వక్ఫ్ అధికారి బాధ్యతల దృష్ట్యా జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించి ఏర్పాట్లు చేయించాల్సిందిగా కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కు మస్జిద్ ముసల్లియాన్ వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ మాజీ సభ్యులు ఎండి.అస్లాం, ముసల్లియాన్ షేక్ అబ్దుల్లా, ఎం.ఎ.సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎండి.ఆరిఫ్, ఎండి.జహంగీర్, ఎండి మోహిద్, ఖాజా హమీదుద్దీన్, అయూబ్ పాల్గొన్నారు.

మర్రిగూడలో 10 ఎంపీటీసీ స్థానాలు

నవతెలంగాణ-మర్రిగూడ

కొత్తగా గట్టుప్పల మండలం ఏర్పడడంతో అంతంపేట,నామాపురం ఎంపీటీసీ స్థానాలు గట్టుప్పల మండలంలో కలిశారు. గత కొన్ని రోజులుగా ఎంపీటీసీ స్థానాల మార్పుల చేర్పులపై ఎంపీడీవో మండల ప్రజల నుండి అభ్యంతరాలను స్వీకరించి,నివేదికను జిల్లా అధికారులకు అందజేయడం అందజేశారు. పరిశీలించిన జిల్లా కలెక్టర్ మండల ఎంపీటీసీ స్థానాల ఫైనల్ రిపోర్ట్ ను సోమవారం జారీ చేసినట్టు ఎంపీడీవో మున్నయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీటీసీ స్థానాలు: 1. కుదాభక్షపల్లి (కుదాభక్షపల్లి,వెంకేపల్లి), 2.రాంరెడ్డి పల్లి,3. సంరపేట (సరంపేట,కొట్టాల,మేటి చందాపురం),4. లెంకలపల్లి,5.శివన్నగూడ, 6.యరగండ్లపల్లి(యరగండ్ల పల్లి,అజ్జిలపురం, 7.తిరుగండ్ల పల్లి(తిరుగండ్లపల్లి, తమ్మడ పల్లి),8.మర్రిగూడ, 9.వట్టిపల్లి(వట్టిపల్లి, కొండూరు, రాజాపేట తండా),10.దామెర భీమనపల్లి(దామెర భీమనపల్లి,కమ్మగూడ).

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన మహాత్మా విద్యార్థులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి త్రోబాల్ క్రీడాకారుల ఎంపికలో నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన మహాత్మ స్కూల్ విద్యార్థులు కన్నబోయిన వైష్ణవి, ఎడమ యశ్వంత్, ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళ వారం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కె.వాణి అభినందించి మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగు తుందని విద్యార్థులు ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు సిగ సంతోష ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు



పేదలను నిండా ముంచిన బడ్జెట్

- బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచింది
- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



నవతెలంగాణ -క్లాక్‌టవర్

కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ చట్టానికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 63 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రెండున్నర లక్షల కోట్ల అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజుకు కూలి 600 రూపాయల ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు ఉన్నందున ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించాలని అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదన్నారు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారన్నారు. అయినా ప్రధాని ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమవుతుందన్నారు. అంతేకాదు హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్నా ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 19న ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున రైతులు, కూలీలు, కార్మికులు యువతీ, యువకులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ,ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు కంబాలపల్లి ఆనంద్, చింతపల్లి లూర్దుమారయ్య రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు వ్యాక్సినేషన్‌తో క్యాన్సర్ నివారణ


- ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు రఘునందన్



నవతెలంగాణ- నకిరేకల్

ముందస్తు జాగ్రత్తలతో పాటు వ్యాక్సినేషన్ చేయించుకోవడం వల్ల క్యాన్సర్ ను నివారించవచ్చని ఐఎంఏ నకిరేకల్ శాఖ అధ్యక్షులు, డాక్టర్ రాపోలు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రఘునందన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నలోగ్స్ సొసైటీ, శరం ఇన్స్టిట్యూట్ ఫార్మా, డాక్టర్ రాపోలు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గర్భ కోశ ముఖ ద్వార క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సినేషన్ క్యాన్సర్ సర్వీక్స్ రాకుండా నివారిస్తుందన్నారు. 9 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ ను రెండు డోసులు ఇవ్వడం ద్వారా వారు క్యాన్సర్ బారిన పడకుండా రక్షింపబడతారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 34 మంది బాలబాలికలకు ఉచితంగా, మిగిలిన వారికి నామమాత్రపు రుసుము తో వ్యాక్సినేషన్ ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నలోగ్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాపోలు మంజుల, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజేశ్వరి, ఉపాధ్యక్షులు వసంతకుమారి, కోశాధికారి అరుణ జ్యోతి, ప్రతినిధులు డాక్టర్ లీలావతి, కే సుష్మ, విశ్వ జ్యోతి, శ్రీ భవ్య, వెంకటరమణ, వైద్యులు డాక్టర్ రమేష్, సోమ సంతోష్, సుశ్రుత , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఇన్చార్జి హెచ్ఎం సత్యవతి, శ్రీ శ్రీనివాస నర్సింగ్ హోమ్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

7న బుద్ధ వనంలో త్రిపీటక సత్ దమ్మ సజ్జయన ఉత్సవం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ బౌద్ధ కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో ఈనెల 7న త్రిపీటక సత్ దమ్మ సజ్జయన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికై బుద్ధ వనంలోని శిల్పాలకు మెరుగులు దిద్ది ఆకర్షణీయంగా చేస్తున్నారు. బుద్ధ వనములోని బుద్ధ చరిత వనం ,జాతకవనం ,ధ్యాన వనం, స్థూప నలను వనాలను ,మహాస్తుపాలను ఆకర్షనీయంగా మలుస్తూ రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నారు. లైఫ్ ఆఫ్ బుద్ధ ధర్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ మరియు సికింద్రాబాద్ మహాబోధి సొసైటీ సంయుక్తముగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ భారత దేశంలో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు .అటు తర్వాత ఈ కార్యక్రమాన్ని కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో కూడా నిర్వహించనున్నారు. పలు బౌద్ధ దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు, బౌద్ధాభిమానులు సుమారు 200 మంది ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈనెల 6వ తేదీ సాయంత్రం నాగార్జునసాగర్ కు చేరుకుంటారు. ఏడవ తేదీన బౌద్ధ ధర్మానికి సంబంధించిన పలు ప్రార్థన (చాంటింగ్)కార్యక్రమాలలో పాల్గొని అనంతరం ఎనిమిదవ తారీఖున మహాయాన బౌద్ధ నిలయమైన నాగార్జునకొండ ను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ,పర్యాటక సంస్థ సంయుక్తంగా ఏర్పాట్లను చేస్తుంది. బౌద్ధ ధార్మిక, సాంస్కృతిక, సాంప్రదాయాలను, పరిరక్షించి, కొనసాగించాలన్న ఉద్దేశంతో, 108 మంది బౌద్ధ భిక్షువులతో, నిర్వహించే ఈ త్రిపీటక పఠణోత్సవ కార్యాక్రమానికి తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని బుద్ధవనం సహకారాన్ని అందజేస్తుంది .ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై బుద్ధ వనములో బుద్ధవచనాన్ని వినే అరుదైనన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

పేదల సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్



నవతెలంగాణ కేతపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమాన్ని విస్మరించిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి బడ్జెట్ పేద మధ్య తరగతి ప్రజలకు ఉపయోగ కరంగా లేదు అని అన్నారు.ఇది కార్పొరేట్ బడా బడా బాబులు అయినటువంటి అధాని అంబానీ ల కోసం పెట్టినట్టుగా ఉందని చెప్పారు.పేదల ఆహార భద్రత కోసం కూడా తగిన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. దేశ ప్రధాన ఆర్థిక వనరు అయినటువంటి వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య వీరబోయిన చౌడయ్య వంగూరి వెంకన్న నీలం సైదులు గుండాల వెంకన్న సుగుణమ్మ బొల్లెద్దు యాదయ్య పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్నఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా బడ్జెట్ ప్రతులను దహనం



చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ తో పేద మధ్యతరగతి కుటుంబాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. ఇది కేవలం ఉన్నత వర్గానికి కొమ్ము కాసినట్లుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ ,ఆమనగంటి ఐలయ్య అర్థం శ్రీనివాస్, ఆమనగంటి గోపి, నరేష్ , పళ్ళ అశోక్, ఆమనగంటి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు సన్మానం

నవతెలంగాణ -చిట్యాల

మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం ఎస్సీ, ఎస్టీ తెలంగాణ రాష్ట్ర కమిషన్ కార్యాలయం హైదరాబాదు లో కలిసి ఆయన కు పూలే బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు ,టీ ఎస్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు కొమ్ము సంజీవ , ఎరోళ్ళ భూపాల్, బోయ ప్రవీణ్,బుస్పాక గణేష్, ఎర్పుల దామోదర్,మాచర్ల యాదగిరి ,ఏర్పుల రాకేష్, చింత కింది అజయ్, చింత కింది శివాజీ , చింతకింది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వన్ టైం సెటిల్మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- టీజీబీ బ్యాంక్ మేనేజర్ జగదీశ్ రెడ్డి



నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఓటిఎస్ స్కీం(వన్ టైం సెటిల్మెంట్ 2024-25) ద్వారా బ్యాంకు రుణం పొంది,రుణాన్ని చెల్లించలేక మొండి బకాయిలతో ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు తమ లోన్ మొత్తంలో 25శాతం చెల్లించి వన్ టైం సెటిల్మెంట్ చేసుకునే సువర్ణ అవకాశాన్ని కల్పించిందని లెంకలపల్లి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జగదీశ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఈనెల 28 లోపు లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

వరి సాగులో యాంత్రీకరణ పద్ధతులు చేపట్టాలి



నవతెలంగాణ-చివ్వెంల

వరిసాగులో ఖర్చులు పెరగడం, కూలీల కొరత నుంచి అధిగమించడానికి యాంత్రీకరణ పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిఎఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగుపై చేసే రైతులకు వరిలో డ్రం సీడర్, వెదజల్లే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు నేరుగా వరి విత్తే పద్ధతిపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వరిని నేరుగా విత్తడం వల్ల కూలీల కొరత నుంచి అధిగమించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారిణి టి. ప్రియాంక, వ్యవసాయ విద్యార్థినులు, రైతులు వి.నర్సిరెడ్డి, చందులాలు, దయాకర్ పాల్గొన్నారు.

ఎల్ఐసీలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలి

- ఐసీఈయూ సెక్రెటరీ డి.ప్రభాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

ఎల్ఐసీ సంస్థలో విదేశీ పెట్టుబడులను, బీమా ప్రీమియంపై జీఎస్టీని ఎత్తివేయాలని ఐసీఈయూ సెక్రటరీ డి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఉద్యోగులు, ఏజెంట్లు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడారు. ఎల్ఐసి సంస్థలో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవడమే కాకుండా, బీమా ప్రీమియంపై జిఎస్టిని తీసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చాంద్ పాషా, నరేష్ కుమార్ ,ఎల్లేష్ కుమార్, యాదయ్య, పాపయ్య, రమేష్, సంజీవయ్య,శంకర్, రామకృష్ణ, మురళి, యాదగిరిరాజు, రవికుమార్, సువర్ణ,ఏజెంట్లు దారం శ్రీనివాస్, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

- పంచాయతీ పూర్తి వివరాలు కార్యదర్శులకు తెలిసి ఉండాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

అధికారులు పారదర్శకంగా పనిచేసి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు ఎస్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు అవగాహనపరిచి ప్రభుత్వ దవాఖానాలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డివార్మింగ్ డే మండలంలోని అందరి పిల్లలకు అందే విధంగా చూడాలన్నారు. మందుల స్టాకు వివరాలు డాక్టర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గర్భిణీలకు, పిల్లలకు పోషకాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంఘాలలో డబ్బులు ఎవరు దుర్వినియోగం చేసినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ మంజులకు తెలిపారు. మండలంలో పంటల వివరాలు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారి దివ్య ను కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికల లో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పంచాయితి కార్యదర్శులకు తెలిపారు .గ్రామాల వారిగా త్రాగునీటి వివరాలు ట్యాంకుల సామర్థ్యం కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి రవికుమార్ ను అడిగి తెలుసుకున్నారు.

ముందుగా దాచారం నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడా బాధ్యతగా చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ నాయక్, తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో హసీం, ఎంపీ ఓ రాజేష్, ఏపీవో ఈశ్వర్, ఏపీఎం మంజుల, వ్యవసాయ అధికారి దివ్య, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి రాహుల్ , డిఈ గోపి, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

రామచంద్రపురం తండా వాసికి పీహెచ్‌డీ



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రామచంద్రపురం తండాకు చెందిన ఆంగోతు సైదాకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఆధారిత ఎల్‌టిఈ అధునాతన 5జి కమ్యూనికేషన్ కోసం యాంటెన్నా డిజైన్ చేసినందుకుగాను పిహెచ్డి పట్టా పొందారు. ఈవిషయమై ఆయన మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ ఈపరిశోధనలో అధిక పనితీరును సమీక్షించి 5జీ నెట్‌వర్క్‌లలో అనువర్తనాలను వివరించడం జరిగిందని, ఈఅంశంపై పరిశోధనకుగాను భగవంత్ యూనివర్సిటీ అజ్మీర్ (ఇండియా) నుండీ వీరేంద్ర కుమార్ శర్మ పరిశోధన మార్గదర్శకములో పీహెచ్డీ పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టా ప్రదానం చేశారని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాటశాలలో చదివి ఉన్నతస్తాయి పీహెచ్డీ పట్ట పొందడం చాలా సంతోషంగా ఉందనారు. సైదా ప్రస్తుతం కెజి రెడ్డి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజ్‌లో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్‌గా విదులు నిర్వర్తిస్తున్నారు. సైదాకు పీహెచ్డీ రాటంపట్ల తల్లిదండ్రులు, గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని వేదాంత భజనమందిరం చైర్మెన్ రాచర్ల వెంకటేశ్వర రావు అన్నారు. మంగళవారం స్థానిక బొడ్రాయి బజార్ వేదాంత భజనమందిరం వద్ద రథసప్తమి వేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ సూర్య భగవానుడు ఉత్తరాయణంలో ప్రవేశించి తన తీక్షనతను లోకానికి చూపిస్తాడని పేర్కొన్నారు. వేసవికాలం ప్రారంభం జరుగుతుందని, సూర్యుని ప్రతాపంతో ఎండలు మండిపోయినా తరువాత చల్లని వర్షాలు పాడి పంటలు పండి రైతులు సంతోషంగా వుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజా కార్యక్రమాలలో అర్చకులు రాఘవాచార్యులు, రామానుజా చార్యులు పాల్గొన్నారు.అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీరాముని శోభాయాత్ర ను కోలాట భజనలతో పట్టణ వీధులలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి నకరికంటి నాగరాజు, కోశాధికారి సోమ సుమన్, చల్లా సత్యనారాయణ, సందీప్, చిల్లంచర్ల సోమేష్, గోరంట్ల సందీప్ వృద్ద శ్రీనివాస్, సోమ రాజా, చిత్తలూరి శ్రీధర్, ఒరగాని వెంకటరత్నం రెడ్డి, శీలా శంకర్, ప్రేమలత, హేమలత, మౌనిక, రమ, స్వాతి, బిందు, కళ్యాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా నరసింహుని నిత్యకల్యాణం



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి మహాక్షేత్రంలో ఈ మంగళవారం శ్రీస్వామి వారి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. కల్యాణంలో కె.వెంకటరెడ్డి, సుందర్ రాకేష్, వినోద్ దంపతులు, దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ సభకు మద్దతు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన వేల గొంతులు లక్ష డప్పుల సభకు తాము పూర్తిగా మద్దతునిస్తున్నామని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మద్దతు తెలిపారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోనీ ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా దశలవారీగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేయాలని వారు కోరారు. పాలకవర్గాలు రాజ్యాంగం ప్రకారం దళితుల తో పాటు దళితుల ఉపకులాలకు రావలసిన సమాన వాటాను ఇవ్వడంలో వివక్షత చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్లను ఈ పాలకవర్గాలు తప్పకుండా అమలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్లో జరిగే సభకు బీసీల తో పాటు అన్ని వర్గాల వారు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో డి జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎండి రెహమాన్ అలీ, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బుసిపాక ఉదయ్ కుమార్, పల్లీల రంజిత్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మెడబోయిన వెంకన్న యాదవ్, సామాజిక తెలంగాణ నాయకులు పత్తేపురం మల్లయ్య, పల్లెర్ల రమేష్, కందుకూరి సోమేశ్, బోండ్ల నవీన్, చెరుకు మధు తదితరులు పాల్గొన్నారు.

గంజి చంద్రమౌళికి పరామర్శ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో నివాసముంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజి చంద్రమౌళి మంగళవారం టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు తదితరులు పరామర్శించారు. గత మూడు సంవత్సరాలుగా అనారోగ్య కారణంతో చంద్రమౌళి ఇంటి వద్దనే ఉంటున్నారు. ఆయన యోగక్షేమాలు అడిగి ఆయన ఆరోగ్య విషయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధైర్య పడవద్దని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్కే ముస్తఫా, వట్టికూటి శ్రీనివాస్, ఎస్‌కే యూసఫ్, అన్వర్, సైదులు, గంజి శివ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలం కేంద్రంలోని తిమ్మాపురం గ్రామ శివారులో గల సూర్య క్షేత్రంలో రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలను భక్తుల మధ్యలోని సూర్యక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తుల పలువురు పాల్గొని స్వామి వారికి దర్శించుకుని ప్రసాదం తీర్చుకున్నారు. వేడుకల్లో సూర్య క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్ధన స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి కిరణ్, గుండా ప్రభాకర్,జైపాల్ రెడ్డి, యాదగిరి, ఇంద్రారెడ్డి, అర్చకులు భీం పాండే, అంకిత్ పాండే, శ్రీరామ్ పాండే, భక్తులు పాల్గొనరు

ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

నవతెలంగాణ-మద్దిరాల

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాలోని అభ్యంతరాలు ఉంటే వివిధ రాజకీయ నాయకులు, ఓటర్లు అభ్యంతరాలను ఐదో తారీకు సాయంత్రం లోపు మండల కార్యాలయంలో తెలిపి సరి చేసుకోవాలని ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఓటర్ల జాబితాలో తప్పులు సరి చేసి ఆరవ తారుకు పూర్తి జాబితా అందజేస్తామని తెలిపారు.

నేడు సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశం

నవతెలంగాణ-మోతె

నేడు సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశము మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మంగళవారం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఏఎస్సై మల్లయ్యకు సన్మానం



నవతెలంగాణ-మద్దిరాల

స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పానుగొటి మల్లయ్య ఏఎస్సైగా పదోన్నతి పొంది తొలిసారి విధులకు హాజరైన సందర్భంగా ఎస్సై యం.వీరన్న శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యూటీలో నిబద్దతతో పని చేసి మల్లయ్య ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో స్థానిక పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, చందు, జరీనా బేగం, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలపై వెంటనే జీవో విడుదల చేయాలి



నవతెలంగాణ-హుజూర్ నగర్

ఏపీలోని తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ భక్తులకు దర్శనం వసతి కల్పించే విషయంలో ఏపీ ప్రభుత్వం తెలంగాణ మంత్రుల, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకుంటూ వెంటనే జీవోను విడుదల చేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు టీవీ ఎల్ గిరిజ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలలోనే తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పరిగణలోకి తీసుకుంటామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ బీఆర్ నాయుడు స్పష్టంగా మీడియా సమావేశంలో తెలియజేశారన్నారు. వారానికి రెండు రోజులు మాత్రమే సిఫారస్ లేఖలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారని జాప్యం చేయకుండా వెంటనే ఆమోదించి తెలంగాణ భక్తుల మనోభావాలను గౌరవించాలన్నారు.

అఖిలపక్ష నాయకులతో సమావేశం



నవతెలంగాణ-నాగారం

నాగారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల వారీగా నూతన ఓట్లు చేర్చిన ఓటర్ లిస్ట్‌పై ఎంపీడీవో కే.మారయ్య వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్యా ఓటర్ లిస్టులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల బుచ్చిబాబు, కూరం వెంకన్న, ఎర్ర రాంబాబు, కడియం కుమార్, నవీన్, లింగయ్య యాదయ్య, బాలరాజు, యాకూబ్ వలి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సర్వదు పాషా పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి ప్రచారరథం ప్రారంభం



నవతెలంగాణ-చివ్వెంల

శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవస్వామి ప్రచార రథాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మొగదాల లక్ష్మణ్ గౌడ్ ప్రారంభించారు. మండల పరిధిలోని ఉండ్రుగొండ గుట్టల్లో వెలసిన హయాగ్రీవ స్వామి ఆలయ నిర్మాణానికి ఉమ్మడి నల్లగొండ ఈ ప్రచారం కొనసాగుతుందని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చకిలం ఫణి కుమార్ తెలిపారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం దేవాలయ విశిష్టతతో పాటు నూతన ఆలయ నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి విరాళాలు సేకరించి అద్భుతమైన దేవాలయం నిర్మిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాగితాల మణమ్మ, సరిత, కవిత, దేవులపల్లి అజయ్ కుమార్, సింగారపు సైదులు, ఎస్.కె బాబు పాల్గొన్నారు.

దేవాలయానికి రథం బహూకరణ



నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి గ్రామ మాజీ సర్పంచ్ దేవరం వెంకరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తె అల్లుడు గజ్జెల అనూష, సంతోష్ రెడ్డి, మనవడు రిషిక్ రెడ్డి,లక్ష న్నర విలువ చేసే రథాన్ని మంగళవారం దేవాలయానికి బహూకరించారు. రథసప్తమి సందర్భంగా తయారు చేసినటువంటి రథంను పూజ అనంతరం దాతలు దేవాల య కమిటీకి అప్పగించారు. రథాన్ని బహూకరించిన దాతలకు దేవాలయ కమిటీ అభినందించింది. ఈ కార్యక్రమంలో రథదాత కుటుంట సభ్యులు దేవరం ఆండాళమ్మ, దేవరం పద్మావతి, దేవరం రామిరెడ్డి, సునిత, అలుగుబెల్లి సీతారాంరెడ్డి, అలుగుబెల్లి అనంతమ్మ, వుప్పుల జానికిరెడ్డి, దేవస్థాన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య పాల్గొన్నారు.

ఎవరి మెప్పు కోసమో ఎమ్మెల్యేపై ఆరోపణలు !

- తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యమకారులు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలుపై, పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా అగ్రవర్ణ నాయకుల మెప్పుకోసం నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సోమవారం మోత్కూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశం ఎవరి ప్రయోజనాల కోసం దొంగ చాటుగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశ్నించారు. 52 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించామని సంకలు గుద్దుకొని చివరికి కాంగ్రెస్ పార్టీనీ నేతలూ ఎటు వైపు తీసుకెళ్లాలననే ఆలోచనా విధానంతో ఈ దొంగ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు.మిమ్మల్ని ఎమ్మెల్యే సామెల్ ఏనాడైనా ఒక్క మాట అన్నాడా..? చెప్పాలన్నారు. ఈరోజు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడిన శాసనసభ్యులు మందుల సామేల్ నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ 14 నెలలలోనే నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1400 కోట్లను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు చేయడమే ఆయన చేసిన తప్పా.. అని అన్నారు. వెనుకబడిన నియోజకవర్గం ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తున్నందుకా ఎమ్మెల్యేపై మానసిక దాడికి దిగుతున్నారని అన్నారు. ఒక్కరిద్దరి ప్రయోజనాల కోసం ఈ మీటింగులు పెట్టినంతమాత్రాన కాంగ్రెస్ పార్టీ విలువలు పెరుగుతాయా అని అన్నారు. మందుల సామేల్ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి వారిని వారి కుటుంబ సభ్యులను బదనాం చేయడానికి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని కాంగ్రెస్ శ్రేణులు గమనిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అవన్నీ బందు పెట్టి అభివృద్ధి కోసం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని కాపాడుకుందామని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ చింతకుంట్ల బాబు, శ్రీను, మల్లేష్, నాగరాజు, పరశురాం, సైదులు, వేణు, శ్రీను, యాదగిరి, ఎల్లయ్య, అశోక్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి'

- 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. మంగళవారం స్థానిక విద్యానగర్ లోని గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ నిర్ధారణ, బీపీ, షుగర్ పరీక్షలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. 2016లో నాటి సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రములో టీబీ వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో టీబీవ్యాధి పరిక్షలు, నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని, దాని ఫలితంగా టిబి వ్యాధిని 75శాతం వరకు అరికట్టడం జరిగిందని తెలిపారు. నేడు కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరీక్షలతో పాటు బిపి,షుగర్ పరిక్షలను ఉచితంగా చేసి, టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, బెజగంఫణి, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సూపర్వైజర్ ఏకస్వామి, సుష్మ ల్యాబ్ టెక్నిషియన్, ఎస్ పిఎల్ఇ వెంకట్, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ శ్రీలత, కుక్కడపు భిక్షం, సందీప్, కళ్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశువైద్య శిబిరం

- ప్రతి ఏటా నర్వహిస్తున్నాం: జిల్లా పశు వైద్యాధికారి



నవతెలంగాణ-మఠంపల్లి

మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశువైద్య అధికారి శ్రీనివాసరావు, మైహోమ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఉత్తమ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాల పరిశ్రమల సహకారంతో ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని, రైతులందరూ సద్వినిగం చేసుకొనికోరారు. గ్రామంలో పశుసంపదని కాపాడుకోవాలన్నారు. తాము అడగగానే ప్రతి ఏటా ఉచితంగా క్యాంప్ నిర్వహిస్తున్న మై హెూమ్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈక్యాంపులో పశువైద్యాధికారులు శ్రీనివాసరెడ్డి, శైలజ, శ్రావణి, రమేష్ నాయక్ పాల్గొని ఆవులు 25, ఎద్దులు 80,మేకలు,గొర్రెలు 2530, కోళ్ల 260, పెంపుడు కుక్కలు 10 వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వెంకటనారాయణ, కృష్ణ వేణి నరేష్, సింగారాపు సైదులు,రాంరెడ్డి, లింగయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశ్రమ మైన్స్ జి.యం.శ్రీనివాసరావు,ఏ.జి.యం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రజ్ఞా పాఠవాలు పెంపొందించుకోవాలి



జిల్లా సెక్టోరియల్ అధికారి కందిబండ శ్రవణ్, జిల్లా సైన్స్ అధికారి ఎల్‌దేవరాజ్

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థులు ఆధునిక కాలంలో మారుతున్న కాలానుగుణంగా ప్రజ్ఞాపాఠవాలు పెంపొందించుకోవాలని జిల్లా సెక్టోరియల్ అధికారి కంది బండ శ్రవణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, మాజీ రాష్ట్ర సైన్సు కోఆర్డినేటర్ యానాల వెంకటరెడ్డిలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం 2025 వేడుకల్లో భాగంగా ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సరస్వతి విద్యా మందిర్‌లో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలను ప్రారంభించి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు వెల్లడించారు. విజేతలకు దశరథ పౌండేషన్ మెమోరియల్ ఆధ్వర్యంలో జ్ఞాపకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన సైన్స్ టాలెంట్ పరీక్షల్లో పాల్గొన్న మండల స్థాయి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న ఈ కాలంలో నూతన ధోరణులకు అనుగుణంగా విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్‌కు దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉంటూ పర్యావరణను పరిరక్షిస్తూ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జయ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం ఈశ్వర్ (ఇమాంపేట మోడల్ స్కూల్), ద్వితీయ స్థానం రాకేష్ (మహాత్మ జ్యోతిరావు పూలే నేరేడు చర్ల), తృతీయ స్థానం రేఖ శ్రీ (జడ్.పి.హెచ్.ఎస్ కోదాడ) కు చెందిన విద్యార్థులు గెలుపొందగా విజేతలను రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి రామలింగారెడ్డి, కోఆర్డినేటర్ కె, గురుమూర్తి, జాయింట్ సెక్రెటరీ జాఫర్, ట్రెజరర్ చంద్రశేఖర్, సభ్యులు వి, శ్రీనివాస్, ఏ, వెంకన్న, లింగమూర్తి, ఝాన్సీ, ఎం, జే, చంద్రశేఖర్, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, అబెల్ శశి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోళ్లమూడి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు మారం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

రామన్నపేట రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్‌రైళ్లను ఆపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట రైల్వేస్టేషన్‌లో నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్,పలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లను ఆపాలని బీజేపీ ఆధ్వర్యంలో గతంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి డాక్టర్ గంగాపురం కిషన్‌రెడ్డి వినతిపత్రం అందించారు. కేంద్ర మంత్రి కార్యాలయం నుండి సిఫారసు లెటర్ బీజేపీ నాయకులకు రావడంతో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్ జైన్, సెక్రెటరీ శ్రీనివాస్ మల్లాదికి లెటర్‌ను అందించినట్లు బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లపు దుర్గయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రాపోలు రమేష్, మండల ఉపాధ్యక్షుల బోనగిరి వెంకటేశం పాల్గొన్నారు.



మార్కండేయ స్వామి దేవాలయంలో పుష్పక్క ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో భావన ఋషి, భద్రావతి స్వామి వాళ్ళ కల్యాణమహోత్సవంలో మంగళవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్పక్క పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అప్పం రామేశ్వరం, శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం అధ్యక్షులు రాపోలు రమేష్, నకిరేకల్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పున్న అమరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుక్క శ్రవణ్ కుమర్, మాజీ ఉపసర్పంచ్ పున్న వెంకటేశం, అయిటిపాముల రంగయ్య, అప్పం గోయల్, కొంగరి సత్యనారాయణ, పున్న వెంకటేశం, గంజి మణి, భక్తులు పాల్గొన్నారు.



పేదలకు నష్టం చేకూర్చే బడ్జెట్

నవతెలంగాణ-రాజపేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు అన్నారు.మంగళవారం రాజపేట మండలకేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి రైతాంగం గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ సామాజికన్యాయం లాంటి వాటికి నిధులు కేటాయించలేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని తెలిపారు.వ్యవసాయం చేసుకుంటున్న రైతులందరికీ రైతు భరోసా రూ.15వేలివ్వాలని కోరారు. రాజపేట మండలం కుర్రారం చెరువు అలుగు తెగిపోయి నీరు వృధాగా పోయిందని వెంటనే అలుగురిపేరు చేసి నీటిని నింపాలని కోరారు.రాజపేట మండలంలోని అన్ని చెరువులను రిపేర్ చేసి నీటితో నింపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి, నాయకులు కె.రామచంద్రం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొల్లే పల్లి పీహెచ్‌సీలో క్యాన్సర్‌పై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భంగా థీమ్, యునైటెడ్ బై యునిక్ నినాదంతో కేన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ మొదటగా కేన్సర్ వ్యాధిని గుర్తించి చికిత్స అందించాలని కోరారు.కేన్సర్ బారిన పడిన వారందర్ని ముఖ్యమైన సంరక్షణ కోసం ప్రతి ఒక్క ఆశా, వైద్య సిబ్బంది తోడ్పాటనందించాలని డిమాండ్ చేశారు.రోగులకు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డాక్టర్ యామినిశృతి, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



సిరిపురంలో శ్రీ భక్త మార్కండేయ కల్యాణోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రథమవార్షికోత్సవంలో భాగంగా మంగళవారం కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు పూర్ణకుంభంతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను స్వాగతం స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు ఎస్‌కె చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిర్యాల మల్లేశం, అప్పం శ్రీరాములు, కడారి శివ, నల్ల సైదులు, కూనూరు మహేష్, శ్రవణ్, చిరు, మధు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ నులిపురుగుల నివారణా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం జాతీయ నూలిపురుగుల దినోత్సవంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇమ్యూనైజాషన్ వైద్యాధికారి డా.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 10వ తేదీన బొల్లెపల్లిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది అందరూ పాల్గొని జాతీయ నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతారని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనకై ప్రతి ఒక్కరు పిల్లవాడు ఈ మాత్రలు మింగాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ యామిని శృతి మాట్లాడుతూ అంగన్వాడీ ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ సెంటర్‌లో మండల ప్రజాపరిషత్ జిల్లా పరిషత్ ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

మోటకొండూరు : ఈ నెల 10 న జాతీయ నులిపురుగుల దినోత్సవం చేపడుతున్నామని డాక్టర్ విజయ్ అన్నారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటు ప్రభుత్వ స్కూళ్లలో కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని డాక్టర్ ఆర్యే తెలిపారు. వైద్య సిబ్బంది ఆశాలు,అంగన్‌వాడీ టీచర్ల సహకారంతో ప్రతి ఒక్క పిల్లవానికి ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర చెంచాలో పొడిచేసి నీళ్లలో కలిపి తాగిస్తారన్నారు. రెండు నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలు పూర్తి మాత్ర చెంచాలలో పొడిచేసి నీళ్లలో కలిపి తాగిస్తారని, మూడు నుండి 19 సంవత్సరాల పిల్లలకు మాత్ర నమిలి చప్పరించిన తర్వాత నీరు తాగాలన్నారు.ఆ రోజు మింగని పిల్లలకు 15 ఫిబ్రవరి 2025న మాస్ ఆఫ్ రౌండ్ లో మింగిస్తారని తెలిపారు.ఏఈఎఫ్ఐ మాత్రం మింగిన తర్వాత ఏ రకమైన దుష్పరిణామాలు వచ్చినచో వెంటనే సంబంధించిన ఆరోగ్య సిబ్బందికి, వైద్యాధికారికి తెలియజేసి 108 అర్బిఎస్కే వాహనం ద్వారా దగ్గర ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.ఈ మాత్రలు ఇంటి వద్ద వేసుకోకూడదని, ఖాళీ కడుపున ఉన్నవారికి ఇవ్వకూడదని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హరిక ఎంఎల్‌హెచ్‌పీ పార్వతమ్మ, హెచ్ఈఓ నర్సింహ, సూపర్వైజర్స్ సుగుణ, అంజుమ్, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ భద్రావతి భావనారుషి స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ భద్రావతి భావనారుషి స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయకమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహ-వెంకటలక్ష్మీ, ప్రధానకార్యదర్శి గోశిక భావనారుషి-దివ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాట్య కళాభారతి కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువుర్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో గోశిక కృష్ణ-పద్మ, గంజి వెంకటేశం, బడుగు సుజాత, నర్సింహ, వనం హరికృష్ణ, సుంచురాజు, గోశిక పూర్ణ చందర్, రుద్రయాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల రఘునాథ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 48వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష గాయత్రి మహా యజ్ఞం సాయంత్రం శ్రీ భద్రావతి భవనా ఋషి స్వామి వారి కల్యాణం కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో సీత సత్యనారాయణ అధ్యక్షులు భారత ఆంజనేయులు ఉపాధ్యక్షులు అంకం యాదగిరి ప్రజా కార్యదర్శి గుర్రం కృష్ణ సహాయ కార్యదర్శి ఇంజమూరి యాదగిరి కోశాధికారి ధర్మకర్త మండలి సభ్యులు చిక్కెంకటేశం, వనం కృష్ణ,చంద్రమౌళి, మెరుగు ఎతినందం, రామచంద్రం నగేష్, పెండం పాండు, బాలమణి,గుండు జయలక్ష్మి పద్మావతి, శిరీష,దేవాలయ ప్రధాన అర్చకులు దోర్నాల కృష్ణ పంతులు, రుద్ర పాండు రంగ దేవాలయ అర్చకులు మహేశ్వరం ప్రసాద్ పంతులు, బొమ్మపాండు పంతులు మేకల నరేందర్ పాల్గొన్నారు.



మైనార్టీ డిక్లరేషన్ ఎటు పోయింది?

● **ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ ఎటు పోయిందని అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నుండి జహంగీర్ ప్రశ్నించారు. మంగళవారం భువనగిరి సుందరయ్య భవనంలో ఆవాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత సాధారణ ఎన్నికలకు ముందు ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్ వక్ఫ్ భూముల పరిరక్షణ- మైనార్టీల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఆవాస్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అప్పటిటీపీసీసీ అధ్యక్షులు తెలంగాణలోని ముస్లిం మైనార్టీలకు ఎంతో గొప్పగా మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించారని, మైనార్టీ డిక్లరేషన్‌ను నమ్మి ముస్లిములు పెద్దఎత్తున కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని తెలిపారు.గద్దెనెక్కి సంవత్సరం గడిచినప్పటికీ మైనార్టీ డిక్లరేషన్ అమలు కలగా మిగిలిపోయిందని, సీఎం రేవంత్‌రెడ్డి ఈ విషయాన్ని మర్చిపోయారన్నారు. మైనార్టీలు ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని తెలిపారు.గతంలో సచార్ కమిటీ నివేదిక, కేసీఆర్ ప్రభుత్వంలో నియమించిన సుధీర్ కమిటీ నివేదికలు మైనార్టీలో స్థితిగతులు ఎంత అధ్వానంగా ఉన్నాయో ప్రభుత్వాలకు చెప్పినప్పటికీ ప్రభుత్వాలు ఈ విషయాన్ని మరుగునపరుస్తున్నాయన్నారు. మైనార్టీ డిక్లరేషన్‌లో రిజర్వేషన్లు పెంచుతామని,మైనార్టీ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని స్వయం సహాయక స్కీములు ఏర్పాటు చేస్తామని, బడ్జెట్‌లో అధికనిధులు కేటాయిస్తామని చెప్పారు.మైనార్టీలు విద్యాపరంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటామని షాదీ ముబారక్, మైనార్టీ కార్పొరేషన్ రుణ సహాయం ఇతర అనేక విధాలుగా మైనార్టీలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ 15 నెలలు అధికారం వెలగబెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు తీసుకుపోవడంలో మైనార్టీల అభివృద్ధిపై వారికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం సైతం 50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకు రూ.3000 కోట్లు కేటాయించడంతో మైనార్టీలపై బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వంపై కసి తీర్చుకున్నారని తెలిపారు. దేశంలో మైనారిటీల జనాభా ప్రకారం కేటాయింపులు చూస్తే ఈ బడ్జెట్లో పాయింట్ .006 ఉందని దేశంలో 15 శాతం ఉన్న ప్రజలు దీనవస్థలను నెట్టివేస్తే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని 'దేశమంటే మట్టికాదోయ్‌దేశమంటే మనుషులోయ్' అని గురజాడ సూక్తిని గుర్తుచేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొండమడుగు నర్సింహ, ఐద్వా నాయకురాలు బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ నాయకులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వెంటనే మైనార్టీ డిక్లరేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మైనార్టీల హక్కులకోసం జరిగే పోరాటాలలో కలిసి ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బట్టు రామచందయ్య, మైనార్టీ నాయకులు ఎక్బాల్‌చౌదరి, ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్‌కె.లతీఫ్, మహమ్మద్ అక్మల్, డాక్టర్ షేక్ హమీద్‌పాషా, తురక కాశల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాంఇమాంపాషా, ఎండి యాకూబ్‌అలీ,షేక్‌ఖాశీం, ముక్తార్ హుస్సేన్, ఎండి జహీర్, ఎండి.సలీం, గొర్రెలుమేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకులు దయ్యాల నర్సింహ,ఎండి అమీర్, ప్రజాఫ్రంట్ నాయకులు మహేష్ యాదయ్య, నర్సింహ; ఆవాజ్ పట్టణ నాయకులు మొహమ్మద్ సాజిద్, మహమ్మద్ రియాజ్, మొహమ్మద్ సోహెల్ పాల్గొన్నారు.



నేడు నిర్వహించే దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయండి

● **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 5న నిర్వహించే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగి సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి, తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా మోడీ ప్రకటించిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఐదున నిర్వహించే నిరసనలు జిల్లా, మండల కేంద్రంలో నిర్వహించాలని ప్రతి కార్మికులు, రైతులు, కూలీ రాజకీయాలకతీతంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మి నర్సింహ స్వామి ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గొరిగే శేఖర్, కార్యదర్శి మోటే వెంకన్న, నాయకులు మోటే రాజు, వడ్లకొండ సత్తయ్య, యెగ్గె మల్లయ్య, అముద రాజు, మోతే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పొందిన సత్యనారాయణకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎస్.సత్యనారాయణ డాక్టరేట్ పొందిన సందర్భంగా మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి రీసెర్చ్ చేసి పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సత్యనారాయణ అభినందనీయుడన్నారు.ఈరోజుల్లో ఫిజిక్స్‌లో డాక్టరేట్ పొందడం కత్తి మీద సాము వంటిదని తెలిపారు.అనతి కాలంలోనే పీహెచ్‌డీ పూర్తిచేసి కళాశాలకు,భువనగిరికి మంచి పేరు తీసుకొచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ జనరల్ స్టడీస్‌లో తన పరిశోధన పత్రాలను కరోనాకాలంలో కూడా వదిలిపెట్టకుండా పరిశోధన పూర్తి చేశానని తెలిపారు.అందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు ,కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్, అధ్యాపకులు కిష్టయ్య, పి.బాల్‌రెడ్డి, ఎస్.సుధా, కనక బాలరాజు, ఆర్.సిద్దిరాములు, ఆర్.రామకృష్ణ, ఎస్.రామకృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెంధిన కొల్లూరి పద్మ కు మంజూరైన రూ.31 వేల చెక్కును మంగళవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ దొనూరు జైపాల్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బడుగు, బలహీనవర్గాల వారి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ప్రాణాపాయస్థితిలో ఉన్న పేదలకు వైద్యానికి ముఖ్యమంత్రి సహానిది అందజేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు సుర్వి ముత్యాలు,ఐఎన్‌టీయూసీ మండలఅధ్యక్షులు దొౌలగణేష్,గ్రామశాఖ అధ్యక్షులు కేసాని రాజు,సుర్వి నరేష్,నవీన్,మేకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.రామలింగంను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మెన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ భువనగిరి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి అండగా ఉంటుందన్నారు.పట్టణంలో పర్యావరణ పరిరక్షణ, మొక్కలను పెంచడంతో పాటు వాటిని కాపాడడం, పరిశుభ్రత,ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కొరకు రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలలో అవగాహన తేవడంలో అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు తాళ్లపల్లి చంద్రశేఖర్, సిహెచ్.చంద్రశేఖర్, సుజావద్దీన్,యూ.భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు



గోశాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

పోలీసులు పట్టుకున్న గోవులను చల్లూరు సహాయోగ్ గోశాల నిర్వాహకులు వాటిని సరిగ్గా సాకకుండా వేరే ఫౌండేషన్‌కు ఆడప్షన్ పేరిట పొరుగు రాష్ట్రల్లోని కబేలాలకు విక్రయిస్తున్నారని,వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి గోశాల వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు డిమాండ్ చేస్తూ స్థానిక రాజాపేట తహసీల్దార్ దామోదర్‌కు, సబ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రాలను మంగళవారం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీహెచ్‌పీ అధ్యక్షులు బోగ జ్ఞానేందర్, మండల కార్యదర్శి ఇమ్మడి ఓం ప్రకాష్,బజరంగ్ దళ్ మండల సంయోజక్ సట్టు నాని,యాదాద్రి జిల్లా సహకార్యదర్శి బూర్గు సంతోష్‌రెడ్డి,యాదాద్రి జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్‌యాదవ్, గాజె ప్రకాశ్, కొల్లూరు రమేష్, సుదం నవీన్, భాషమైన గణేష్, నీలచందు, నరేష్ ఉన్నారు.

ఉపాధి కూలీలను ఆదుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలలో, గ్రామీణ ఉపాదికూలీలకు పెద్దపీట వేసి ఆదుకోవాలని సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ కోరారు.ఈ విషయంతో పాటు ఇందిరమ్మ ఆత్మీయభరోసా అందరికీ వర్తింపజేయాలని కోరుతూ మండలంలోని కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఆర్ఐ పూర్ణచందర్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్,సంపత్,భవాని,సరిత, కవిత, కందుల విజయ, మాచర్ల లక్ష్మి ,సంతోష,మౌనిక, స్వాతి, క్రాంతి ,సంధ్య ,యాదమ్మ లక్ష్మి, మౌనిక, సంధ్య, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోసంపదను కర్నాటకకు తరలించొద్దు

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని చల్లూరు సహయోగ్ గోశాల నుంచి గోవులను కర్నాటక రాష్ట్రానికి తరలించవద్దని మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన రైతులతో కలిసి మాట్లాడారు. గోశాలలో ఉన్న గోవుల సంపదను ఇతర రాష్ట్రాలకు తరలించే బదులు మండల రైతులకు అందజేస్తే రైతులకు జీవనోపాధిగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కాకల ఉపేందర్, చిగుళ్ల బీరప్ప, దిడ్డి నరసింహులు, వరుణ్ రమేష్ పాల్గొన్నారు.



ఎరువుల షాపుల్లో తనిఖీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో మండల వ్యవసాయ అధికారి, ఎస్ శ్రీనివాసులు ఎరువుల షాపులను మంగళవారం ముమ్మరంగా తనిఖీ చేశారు. బజ్జూరి సీడ్స్, గ్రోమోర్, శ్రీ లక్ష్మీ నరసింహ ఎరువులు షాపులో తనిఖీలలో భాగంగా యూరియా, ఫర్టిలైజర్, పెస్టిసైడ్ స్టాకును చెక్ చేశారు. రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలం రైతులకు యూరియా,పెస్టిసైడ్ అందు బాటులో ఉన్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎరువుల షాపుల నిర్వాహకులు పడిగలరాజు, బజ్జూరిరవి, సిబ్బంది పాల్గొన్నారు.

గొంతెత్తి డప్పు మోగించు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఓ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం లక్ష డప్పుల,వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ కోరారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పుల,వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ మండల అధ్యక్షుడు చింత కింది సుధాకర్,ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలరాజు,ఎంజేఎఫ్ జిల్లా నాయకులు కలకొండ సంజీవ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ముత్యాల చంద్రకాంత్,వలిగొండ యాదయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు,వడ్డేపల్లి వంశీ, చెరుకుపల్లి కృష్ణ,జనగాం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట పట్టణకేంద్రానికి చెందిన కోయ లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి జై శ్రీరాం ఫౌండేషన్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గాంధ్ల నర్సింగరావు, చిగుళ్ల బీరయ్య,సంగం మధు,సాధనబోయిన శంకర్, ఎక్కలదేవి శ్రీహరి, రంగల్ల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, పెద్దోళ్ల కర్ణాకర్, కోయ రాజు, సగ్గు ఆంజనేయులు, కోయజాన్,బాబు, మల్లేష్, బాబు, గణేష్, కుమార్,కమలాకర్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటికి మార్చాలి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని 16వ వార్డులో ఇండ్ల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు మార్చాలని డీవైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆద్వర్యంలో విద్యుద్ శాఖ ఏఈకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వలన స్థానిక ప్రజలు భయందోళనకు గురవుతున్నారని తెలిపారు.గతంలో కోతులు ఆ ట్రాన్స్‌పార్మర్‌ను తాకి చనిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు.చిన్న పిల్లలు పరిసర ప్రాంతాలలో ఆడుకోవడం వల్ల ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యండి. సాజిద్, షేక్ రియాజ్, యండి.సోహేల్, యండి.సల్మాన్, రజాక్ పాల్గొన్నారు.

లక్ష దప్పులు వెయ్యి గొంతులుగా తరలిరండి

నవతెలంగాణ-రాజపేట

మాదిగ రిజర్వేషన్,వర్గీకరణ అమలుకై జరిగే పోరాటంలో భాగంగా లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు మోత్కూపల్లి నవీన్‌కుమార్ కోరారు.మండలంలోని నర్సాపురం గ్రామాంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద లక్షడబప్పులు వెయ్యి గొంతుకల కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు.కార్యక్రమానికి బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్‌మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్‌మాదిగ, దుబ్బాసి శ్రీనుమాదిగ, ప్రకాష్‌మాదిగ, గోల్లూరిప్రభాకర్ మాదిగ,ముక్కరవిప్రకాష్‌మాదిగ, రాంగళ్ళశ్రీనుమాదిగ,దగ్గుల విష్ణుమాదిగ, రాంగళ్ళ అమరేందర్‌మాదిగ,దుబ్బాషి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఖాళీపోస్టులను భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలిసి మారుమూల గ్రామాల పరిస్థితిని వివరించి హాస్పిటల్‌లో ఉండాల్సిన స్టాఫ్‌ను వెంటనే నియమించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు డీఎంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేశారు. 24 గంటల అత్యవసర వైద్య సేవలను అందించాలని, గర్భిణీ స్త్రీ లకు ఇబ్బంది కలగకుండా మహిళా డాక్టర్‌ను నియమించాలని కోరారు. అవకాశం ఉంటే గతంలో హాస్పిటల్ లో పని చేసిన డా. భారత్‌కుమార్ సేవలను కొనసాగించాలన్నారు.మండలం లోని అన్ని గ్రామలలో సబ్ సెంటర్ల సేవలను ప్రతిరోజు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గ్రామీణ ఎంఎస్ఎంఈ వ్యాపారాలకు, సైబర్‌నేరాలను ఎదుర్కొనేందుకు సైబర్ భద్రతపై శిక్షణ, జాగ్రత్తపై అవగాహన చేసుకోవాలని ఎంఎస్‌ఎంఈ .డిస్ట్రిక్ట్ ట్రైనర్ సీత లక్ష్మణ్ అన్నారు.పురపాలక కేంద్రంలో మంగళవారం ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ చరవతం సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులు, మహిళలతో పాటు ఆన్‌లైన్ బిజినెస్ చేసే చీరల వ్యాపారులు చేనేత వ్యాపారులకు చేనేత కళాకారులకు సైబర్ సెక్యూరిటీ నేరాలను ఎదుర్కొనేందుకు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ఇంటర్నెట్ వ్యవస్థ పై ప్రతి ఒక్కరు ఆధార పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కానీ కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక ప్రజలను సైబర్ నేరాల మోసాలకు గురిచేస్తూ తమ పబ్బం గడుపు కుంటున్నారని, ఇలాంటి ఎదుర్కొనేందుకు ఈ సైబర్ శిక్షణను ఎంఎస్ఎంఈ సంస్థ అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రైనర్ సాగర్, ఎంవి రాజ్ కుమార్,స్టేట్ ట్రైనర్ శ్రీ హస్త కళ వీవర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రతినిధులు చిక్క కృష్ణ, డబ్బీకార్ సాహెష్, గంజి బసవలింగం, తదితరులు ఉన్నారు,. మరియు 35 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-చింతలపాలెం



మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రంథాలయ కమిటీ చైర్మెన్ వంగవీటి రామారావుని కలిసి వినతిపత్రం అందజేశారని జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోర్తాల నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపాలెం మండల కేంద్రంలో దశాబ్దాల నుంచి కనీసం ఒక గ్రంథాలయం కూడా లేదని, మండల కేంద్రానికి గ్రంథాలయం భవనం సాంక్షన్ చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి మా మండలంలో గ్రంథాలయం వచ్చే విధంగా కృషి చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. దానికి సానుకూలంగా స్పందించిన గ్రంథాల కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు గారు కచ్చితంగా రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి మీ గ్రామం లో ఉన్న యువత శిరకాల కోరిక తీర్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కమిటీని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లా మాదిగ ఉద్యోగులు సమాఖ్య జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సురేష్ నియమించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ వారికి ఉత్తర్వుల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంద దేవేందర్ మాదిగ, రవివర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



స్థానిక ఎన్నికలకు.. సై..

- ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు మొగ్గు
- ఉమ్మడి నల్లగొండ జిల్లా ను శాసించేది ఆమె
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 29,75,286 మంది ఓటర్లు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణ, తుది జాబితాను ప్రభుత్వానికి నివేదిక అందించడంతో ఇటు అధికార పార్టీలో, ప్రతిపక్ష వర్గాల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఒక మాటలో చెప్పాలంటే ఇది పరీక్షల కాలం. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కాగా త్వరలోనే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై ప్రస్తుతం నామినేషన్లు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎన్నికల వేడి ప్రారంభమైంది. విద్యార్థులతో పాటు రాజకీయ నాయకులకు తల్లిదండ్రులకు పరీక్షల కాలం ప్రారంభమైంది. స్థానిక సంస్థలు, సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిల పదవీకాలం ముగిసి ఏడాది కాలం గడిచిపోయింది. ఈ సంవత్సరం జనవరి 26 తో మునిసిపాలిటీల పాలకవర్గం సమయం కూడా ముగిసింది. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేవలం నకరేకల్ మున్సిపాలిటీ మినహాయించి ఎక్కడ కూడా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పదవిలో లేరు. మొదటగా సర్పంచ్ పదవి కాలం ముగిసిపోవడంతో మూడు గ్రామ పంచాయతీలకు ఒక ప్రత్యేక అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. ప్రతి మండల పరిషత్ కు జిల్లాస్థాయి అధికారులు ఒక ప్రత్యేక అధికారిగా నోడల్ అధికారిగా కొనసాగుతున్నారు. సంవత్సర కాలం నుంచి రేపు, మాపూ, అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు మరో 15 రోజుల్లో ఎన్నికల సైరన్ మోగిస్తారని, రాష్ట్ర మంత్రులు, అ పార్టీ క్యాడర్ కు సంకేతాలు పంపుతున్నారు. మార్చ్ లో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాకముందే ఎన్నికల నగర మోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు మొగ్గు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నత్త నడకన అమలు చేస్తూనే ప్రతిపక్షాలకు చిక్కకుండా క్షేత్రస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగరవేయాలని ఎత్తులకు పైఎత్తులు వేస్తూ న్నట్లు తెలుస్తుంది. పార్టీ గుర్తుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరి మోగించ వచ్చని రాజకీయ మేధావులు పేర్కొన్నట్టు తెలిసింది. దీంతో క్షేత్రస్థాయిలో ప్రస్తుతం మంత్రులు ఎమ్మెల్యేలు మాత్రమే పార్టీ తరపున ప్రజలకు భరోసా ఇవ్వగలరని పార్టీ బీఫాం మీద ఎన్నికలు జరిపితే లాభం చేకూరుతుందని యోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీల సంఖ్య పెంచాలా ? తగ్గించాలా? అనే కోణంలో ఆలోచిస్తున్నట్టు తెలిసింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లా ను శాసించేది ఆమె

ఉమ్మడి జిల్లాలోని 12 శాసనసభా నియోజవకర్గాలకు 1,63,142 మంది పురుష ఓటర్లు, 15,11,939 మంది మహిళాఓటర్లు నమోదయ్యారు. ట్రాన్స్ జెండర్లు 205 మంది ఓటుహక్కు నమోదు చేసుకున్నారు. 12 నియోజకవర్గాల్లో దేవరకొండ అత్యధికంగా 2,64,430 మంది ఓటర్లు నమోదవ్వగా, భువనగిరిలో అత్యల్పంగా 2,22,651 మంది ఓటర్లు నమోదయ్యారు.మొత్తం ఉమ్మడి జిల్లాలో దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా పురుష ఓటర్లున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో మహిళలకంటే పురుష ఓటర్లే ఎక్కువగా ఉండడం గమనార్హం.

దేవరకొండ,హుజూర్‌నగర్ నకిరేకల్, నల్లగొండ, కోదాడ నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు ఎక్కువగా నమోదయ్యారు. దేవరకొండ నియోజకవర్గం మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లోనూ పురుష ఓటర్లకంటే మహిళల ఓటర్లే ఎక్కువగా నమోదయ్యారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 29,75,286మంది ఓటర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 29,75,286మంది ఓటర్లు నమోదయ్యారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు జిల్లా ఎన్నికల అధికారులు తుది సవరణల అనంతరం ఓటర్ల జాబితాను ప్రచురించారు. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 3,583 పోలింగ్ స్టేషన్లు నిర్ధారించారు. మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడం విశేషం.

గోపరాజుపల్లి నుండి దుప్పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్



గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లి వరకు కిలోమీటర్ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లికి వెళ్లే మట్టిరోడ్డు పై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపరాజుపల్లి గ్రామం నుండి దుప్పల్లికి వెళ్లడానికి కిలోమీటర్ వరకు మట్టిరోడ్డుతో ఇరు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే భువనగిరి,ఆలేరు ఎమ్మెల్యేలు దృష్టి సారించి నూతన బీటి రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దుప్పల్లి గ్రామం, ఇటు మండలం భువనగిరి నియోజకవర్గంలోకి, ఎమ్మెల్యే పరిధి ఆలేరు నియోజకవర్గం లోకి రావడం వల్ల గ్రామం లోని సమస్యలు పరిష్కారం కావడం లేదని సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా రాఘవపురం- పాలడుగు ఎక్స్ రోడ్ నుంచి దుప్పల్లి వరకు గల మూడు కిలోమీటర్ల బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయమై ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందని వెంటనే బీటీ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపరాజుపల్లి చిత్తాపురం, నాయకులు ఏనుగుల నర్సింహ, ఏటేల్లి నరసింహ, కందుల భిక్షం, రుద్రపల్లి లింగయ్య, సలిగంజి నర్సింహ, బాలగోనిరాజు, భూపతిరాములు, రుద్రపల్లి రామలింగం, కందుల మత్స్యగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసన

నవతెలంగాణ-భువనగిరి

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రేపు జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యాలయంలో కార్మిక, రైతుసంఘాల నాయకుల సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దాసరి పాండు, కల్లూరి మల్లేష్, ఐఎఫ్ టియు జిల్లా నాయకులు కళ్లెం అడువయ్య, గడ్డం నాగరాజు, పర్శ సుదర్శన్, ఐఎన్‌టీయూసీ నాయకులు సిద్దులు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్ పాల్గొన్నారు.

7న వెయ్యిగొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శన

నవ తెలంగాణ-చింతలపాలెం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్‌తో వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు 'లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడానికి మాదిగ అనుబంధ సంఘాలు అన్ని ఏకమై కదం తొక్కాలని మంగళవారం హుజూర్నగర్ నియోజక వర్గ మాదిగ జర్నలిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి గొల్లపూడి రాకేష్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు మిత్రులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం మండలంలో ఉన్న మాదిగ జాతి బిడ్డలంతా తమ సంకకు డప్పు వేసుకొని తప్పకుండా హాజరు కావాలని, మాదిగలు అధిక సంఖ్యలో హైదరాబాద్ కు తరలి, ప్రభుత్వాల కళ్ళు తెరిపించి సభను విజయవంతం చేయాలని కోరారు.

లక్ష డప్పులు వేలగొంతులు పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ-గరిడేపల్లి

మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే లక్షడప్పులు వేల గొంతులు మహాప్రదర్శనను విజయవంతం చేయాలని గోడ పత్రికను మండలంలోని కల్మలచెరువు గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు నగేష్ మాదిగ, సంఘం నాయకులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే' లక్ష డప్పులు-వేల గొంతులు"మాదిగలు ఉప కులాల నాయకులు కార్యకర్తలు భారీగ సాంస్కృతిక మహా ప్రదర్శనకు గ్రామం నుండి మాదిగలందరు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మద్దతుతెలిపే పోరాటానికి ప్రతి మాదిగ బిడ్డ డప్పును భుజనా వేసుకుని రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికసంస్థల ఎన్నికలపై రాజకీయనాయకులతో సమావేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా మండల కేంద్రంలోని 29 గ్రామపంచాయతీల్లో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వివిధ వార్డుల్లో గల మహిళా పురుష అభ్యర్థుల వివరాలను మంగళవారం ఎంపీడీవో ఉమేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల బాధ్యులతో చర్చించి వివరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య , సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న చెరుకు పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ - చండూరు

పేద , మధ్య తరగతి ప్రజల కోసం రూ.12 లక్షల వరకు ఇన్‌కమ్ టాక్స్ లేకుండా చేసినందున బీజేపీ నేతలు దేశ ప్రజల తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు పందుల సత్యం ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మంగళవారం స్థానిక చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రావిరాల శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి పడసనబోయిన శ్రీను, మండల ఉపాధ్యక్షులు న ల్ప రాజు యాదయ్య,జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, బిజిలి యాదయ్య, పేర్ల గురుస్వామి, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ, తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



ఎరువులు, పురుగు మందుల డీలర్లు కేవలం లాభాపేక్ష తోనే కాకుండా రైతుల అభ్యున్నతికి, తద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం గడ్డిపల్లిలో శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం నందు ఆత్మ సూర్యాపేట, సమేతి మరియు మేనేజ్ హైదరాబాద్ వారి సహకారంతో డీలర్స్ కి ఇచ్చే దేశి కోర్సు ను మంగళవారం ప్రారంభించారు. దేశీ కోర్సు యొక్క ఉపయోగాల గురించి తెలియజేస్తూ దీనివలన రైతుల సమస్యకు తగిన విధంగా సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా,వ్యవసాయం దాని సంబంధిత రంగాల పై అవగాహన ఉంటుందన్నారు. 48 వారాల పాటు నిర్వహించే దేశి కోర్స్ డీలర్స్‌కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు,ఈ సర్టిఫికెట్ పొందిన డీలర్స్‌కి వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రావీణ్యం వస్తుందని తెలిపారు. థియరీ తో పాటు,క్షేత్ర అనుభవాన్ని కూడా కలుగ జేస్తూ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులతో శిక్షణ ఇస్తూ అవగాహన కలిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కెవికె ఇంచార్జ్ డి నరేశ్, ఫెసిలిటేటర్ పి.శంకర్ రావు, ఏఓ ప్రియతమ్ కుమార్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్,ఏ.కిరణ్,డి నరేష్,డి. ఆదర్శ్,టి.మాధురీ,మరియు దేశి డీలర్స్ 40 మంది పాల్గొన్నారు.



ఆశావర్కర్లకు వెయిటేజ్ మార్కులు కలపాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఆశా వర్కర్లకు వెయిటేజ్ మార్కులు కలపాలని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండాది ఉమా అధ్యక్షతన జరిగిన ఆశ వర్కర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి వేతనం 26 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఆశా వర్కర్ల ను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది అవుతున్న అతిగతి లేకుండా పోయిందని అన్నారు. ఆశా వర్కర్లకు సర్వే చేసినందుకుగాను సంబంధిత బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలేపల్లి బువ్వమ్మ, కడప నాగమణి, జయమ్మ, సుధా, ప్రమీల, భవాని, వెంకటమ్మ, సుజాత, అశ్విని, ఉమా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు నియమ నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి నోడల్ ఆఫీసర్లకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ మీటింగ్‌హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.నియమించిన నోడల్ అధికారులు తమ విధులు నియమ నిబంధనలను పాటిస్తూ రోజువారి రిపోర్టులు సమయంలో పంపాలని కోరారు. జిల్లాలో మొత్తం 985 ఓటర్లు ఉన్నందున వారు సకాలంలో వచి ఓటు హక్కు వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ ను సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేర్చాలన్నారు.17 పోలింగ్ కేంద్రాలకు 6 రూట్ల ద్వారా 17 మండలాలకు బ్యాలెట్ బాక్సులు పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కేంద్రాలకు పంపే ముందల పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత నోడల్ అధికారులు, సూపరింటెండెంట్లు రామారావు, శాంతిలాల్, డీటీ సురేష్, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు

జిల్లా కేంద్రంలో ఏసీఎల్, డీసెల్‌ను నియమించాలి



నవతెలంగాణ-వలిగొండ

నూతన జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా జిల్లా కేంద్రంలో కార్మిక శాఖలో ఏసీఎల్,డీసీఎల్‌ల ను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారం మల్లేశం అన్నారు.మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో భవనిర్మాణ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి ఏండ్లవుతున్నా కార్మికులకు సంబంధించిన ఏసీల్, డీసీల్ అధికారులను ఏర్పాటు చేయకుండా, చెప్పుకోవడానికి ఎవరు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం యాదాద్రి యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో కార్మికశాఖ జిల్లా అధికారులను నియమించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు అధికారులు లేక కార్మికులకు సంబంధించిన అందించిన డెత్, డెలివరీ,పెండ్లి కానుకలు, సంబంధించిన క్లయిమ్స్ పరిష్కారం కావడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి కార్మికుడు కార్మిక శాఖలో పేరు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆన్‌లైన్ ద్వారా అప్లై చేయాలని చెప్పడం జరిగిందన్నారు. కానీ కార్మికుల సంబంధించిన వెల్ఫేర్‌బోర్డులో నమోదు చేసుకోవడానికి ఆన్‌లైన్ పనిచేయడం లేదన్నారు.కార్మికులు కార్డు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆన్‌లైన్ ద్వారా కార్మికులు వెల్ఫేర్‌బోర్డులో నమోదు చేసుకోవడానికి ఆన్‌లైన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్‌అధ్యక్షులు బీరప్ప, ఉక్కుర్తిస్వామి, కలిమెరసుదర్శన్ ,వెంకటేశం, నర్సింహ పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి జారిపడిన గీత కార్మికునికి పరామర్శ

నవ తెలంగాణ-సూర్యాపేట రూరల్



సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాధ గ్రామానికి చెందిన దుండిగల పిచ్చయ్య(64) అనే గీత కార్మికుడు సోమవారం మధ్యాహ్నము 3 గంటలకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడటంవల్ల, ఎడమ చేయి మట్టలో విరిగినది. ఎడమ కాలుకు దెబ్బ తగిలినది, నడుము గట్టిగా గుద్దుకోవటం వల్ల శ్వాస ఆడటం లేదనీ, తలకు, కాలుకు బలమైన గాయాలు తగలడం చేత వెంటనే మెరుగైన వైద్యం కోసం ఆటోలో తీసుకొని సూర్యాపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు మంగళవారం హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి మాట్లాడారు. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న దుండిగల పిచ్చయ్యకు తక్షణమే ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. పరామర్శించిన వారిలో గౌడ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కెక్కిరేణి సత్యనారాయణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు బోడ సైదులు, సూర్యాపేట సొసైటీ అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ,సొసైటీ అధ్యక్షుడు రాచకొండ నాగరాజు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అరాచకాలను ప్రతిఘటిస్తాం



నవతెలంగాణ-గరిడేపల్లి

అబద్ధపు ప్రచారంతో అమలుకానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెని ఎక్కిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాని విస్మరించి సంవత్సరం నర కాలంలోనే ప్రజా వ్యతిరేకతని కూడగట్టుకొని అధికారంలోకి వచ్చి ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో అల్లలర్లు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు గ్రామ పార్టీ అధ్యక్షులు చామకూరి అంజి గౌడ్ అన్నారు. పొనుగోడు గ్రామములో బిఆర్ఎస్ పార్టీ జెండా కర్రని విరగొట్టిన కాంగ్రెస్ అరాచక వాదులను వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్ళమ్మని అనేక నిర్బంధాలను ఎదుర్కొని పోరాడిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఉందని ఇలాంటి చిల్లర బెదిరింపులకి బెదరం అని అన్నారు. అక్రమ కేసులతో మా పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలని నిరవేర్చకుంటా దాడులకు తెగబడడం సిగ్గుచేటన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం నాయకులు రణపంగా సైదులు, నియోజవర్గ యూత్ నాయకులు అనంతు కర్ణాకర్, రామ్ మధు, నందిపాటి నరహరి, సతీష్, వీరబాబు, గోపి, శ్రీను పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాలకవీడు



మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మాతంగి నర్సయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబానికి స్థానికులు చేయూతనందించారు. దశాధినకర్మ ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు కలిసి రూ.60 వేల రూపాయలను మంగళవారం మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్ చేతుల మీదుగా నర్సయ్య కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నరసింహ రావు, బుడిగె సైదులు, వజీర్, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు సూచనలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలో భాగంగా జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను పోలీసు వారు సూచించిన స్థలాలలో ఉచితంగా పార్కింగ్ చేసుకోవాలని ఎస్సై డి.క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, గుట్ట పైకి వెళ్లేవారు దేవస్థానం వారు అనుమతించిన ఆటోలపై మాత్రమే వెళ్లాలని, భక్తుల వాహనాలు గుట్ట పైకి తీసుకువెళ్లడానికి అనుమతి లేదని, ఈ విషయాలను దృష్టి యందు ఉంచుకొని పోలీస్ శాఖ వారికి శాంతి భద్రతల విషయంలో సహకరించాలని కోరారు.

త్రినిటీ విద్యార్థుల యోగా విన్యాసాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్‌కేంద్రంలోని త్రినిటీ హైస్కూల్‌లో మంగళవారం రథసప్తమిని పురస్కరించుకొని విద్యార్థులు యోగా విన్యాసాలు, సూర్యనమస్కారాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులు యోగా విన్యాసాలు, సూర్యనమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంగా, మానసిక ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిషనర్ రామలింగంను కలిసిన 19వ వార్డు సభ్యులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి పురపాలక సంఘం నూతన కమిషనర్ రామలింగం ను 19వ వార్డు కుమ్మరి వాడ సభ్యులు, మాజీ కౌన్సిలర్ తాడూరి భిక్షపతి ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ను సన్మానించిన వారిలో తాడూరి అంజన్న, తాడూరి రవి, వడిచెర్ల మల్లేష్ యాదవ్, తాడూరి మల్లేష్, తాడూరి రాము, తాడూరి కుమార్, చిన్నగారి నరసింహ, చిన్నగారి కృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా గణపతి పూజ

- చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు
- ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ దంపతులు



నవతెలంగాణ -నార్కట్‌పల్లి

తెలంగాణలో రెండవ శ్రీశైలంగా ప్రసిద్ధక్షేత్రంగా పేరొందిన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభంతో చెర్వుగట్టుకు ఉత్సవ శోభ సంతరించుకుంది. నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ చారి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై బ్రహ్మోత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. అతిథులకు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,ఆలయ అసిస్టెంట్ కమిషనర్ భాస్కర్ , ఈవో నవీన్ కుమార్ లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ మహా మండపంలో యాగ్నికులు సుబ్రహ్మణ్య దీక్షితావధాని మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మొదట యాగ ప్రదక్షణ, గణపతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, యువజన నాయకుడు వడ్డే భూపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ పున్నము యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణ, మాజీ డైరెక్టర్ రేగట్టే నరసింహారెడ్డి, వారాల రమేష్, కిట్టు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

- దేశానికి రోల్ మోడల్‌గా కులగణన
- ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రజ ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని,దేశానికి రోల్ మోడల్‌గా కులగణనలో తెలంగాణ ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన కులగణన భారతదేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు.యాభై రోజులు, సుమారు 110 మంది అధికారులతో కులగణన చేపట్టి విజయవంతం చేసుకున్నమన్నారు.బీసీ కులగణనపై ప్రత్యేకంగా అసెంబ్లీ ఏర్పాటు చేసి ప్రత్యేక చర్చల కోసం సమావేశం పెడితే చర్చల్లో పాల్గొనే దమ్ముధైర్యం లేక ప్రతిపక్షపార్టీలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయని మండిపడ్డారు.గత పదేండ్లలో బీసీలకు మీ నాయకుడు మీ పార్టీ మోసం చేసింది కాబట్టి బీసీ నాయకుడైన గంగుల కమలాకర్‌కు మీడియా ముందు బీసీల గురించి మాట్లాడే అర్హత నైతిక విలువ లేదన్నారు.గతంలో బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుల సర్వే చేసి ఫౌంహౌస్‌లో పెట్టారని.భావి ప్రధాని రాహుల్‌గాంధీ గత ఎలక్షన్స్‌లో కులగణన చేయలని మేనిఫెస్టోలో పెట్టారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 50 రోజులలో కులగణన చేసామన్నారు. కులగణన వల్ల బీసీలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితో అందరినీ చర్చలో భాగస్వామ్యం చేయాలన్నదే మా అభిమతం గా భావిస్తున్నామన్నారు.ఒకళ్లిద్దరితో సభలో మాట్లాడించి సభను వాయిదా వేసుకొని పోయో సంస్కృతి మాది కాదు. ఎజెండాపైన సభలో సమగ్ర చర్చ జరగాలన్నదే మా ఆలోచన, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై మంత్రివర్గంలో సమగ్ర చర్చ జరిగిందన్నారు.అందుకే సభను వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.హరీష్‌రావు, బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎజెండాలోని అంశాలపైన వారు మాట్లేందుకు సభాపతి అవకాశం ఇస్తారన్నారు.ఇవ్వాలని మేము కూడా కోరుతామన్నారు.ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడడం ఆపాలన్నారు.అసెంబ్లీ లో చర్చలో పాల్గొనండి.. బీసీలకు పెద్దపీట వేయడం కోసం మా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-లో నల్లగొండకు పతకాలు

- సాధించిన క్రీడాకారులకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందలు



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో నల్లగొండ జిల్లా పోలీస్ క్రీడాకారులు వ్యక్తి గత పోటీలు 800 మీటర్ల మెన్ అండ్ ఉమెన్ 2 బంగారు పతకాలు, స్విమ్మింగ్ పోటీల్లో 2 బంగారు పతకాలు,2 సిల్వర్ పతకాలు,1500 మీటర్ల ఉమెన్ పోటీల్లో 1 సిల్వర్, బ్యాట్మెటెన్ డబల్స్ లో సిల్వర్, వాలీబాల్,కబడ్డీలో సిల్వర్ , హాకీ లో కాంస్యం పతకాలు సాధించారు. జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు క్రీడాకారులకు ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారుల కు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇదే స్పూర్తిని కనబరుస్తూ ప్రతి రోజూ సాధన చేస్తూ ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు హరి బాబు, శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

సాగర్ సర్కిల్ కు వెండి, కాంస్య పతకాలు

నాగార్జునసాగర్: స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్ లో నాగార్జునసాగర్ పోలీస్ సర్కిల్ కార్యాలయం కు వెండి ,కాంస్య పతకాలుదక్కాయి. కరీంనగర్ లో నిర్వహించిన మూడవ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో రాష్ట్ర స్థాయి లో బ్యాడ్మింటన్ విభాగంలో



నాగార్జునసాగర్ సర్కిల్లోని తిరుమలగిరి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ షేక్ అలీ అహ్మద్ (ఆలీబాబా) కు వెండి పతకం మరియు హాకీ క్రీడా విభాగంలో నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సయ్యద్ జావిద్ కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ విజేతలను అభినందించారు. వీరితోపాటు నాగార్జునసాగర్ సీఐ బీసన్న, ఎస్ ఐ సంపత్ గౌడ్ ,పోలీస్ సర్కిల్ కార్యాలయం సిబ్బంది అభినందించారు.

పేదింటి యువకునికి హైదరాబాద్‌లో కార్పొరేట్ వైద్యం

- మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఏడాదికింద గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తీగుళ్ల భానును జనవరి 26న ఇంటికి వెళ్లి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స చేయిస్తానని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్లను కన్సల్టయ్యారు.మంగళవారం ఉదయం తన సొంత ఖర్చులతో చిన్న కొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భానును అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు.వైద్యం ఎలా అందుతని స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్స్‌తో మాట్లాడి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్లను సూచించారు. పేదలమైన మాకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డిని హత్తుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

నిస్వార్థ జీవి వర్థెల్లి బుచ్చిరాములు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కార్యకర్తలకు కన్న తండ్రీ లాంటి వారు వర్థెల్లి బుచ్చి రాములు అని సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో జరిగిన బుచ్చి రాములు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంధర్బంగా నెమ్మాది మాట్లాడుతూ బుచ్చి రాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా చేత పట్టి చిన్నతం లోనే పోరాటాలకు దగ్గరయ్యాడని ఆయన అన్నారు. సూర్యాపేట ఆఫీస్ కార్యదర్శిగా పని చేసి కొద్దీ కాలములోనే తుంగతుర్తి,సూర్యాపేట ఉమ్మడి డివిజన్ వ్యాపితంగా కూలీ, భూమి పోరాటాలు నడిపి పేద వర్గాలకు అండగా ఉద్యమాలు నిర్మించాడని నెమ్మాది తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, రాష్ట్ర కమిటి సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చేశాడన్నారు.1989-95 వరకు సూర్యాపేట తాలూకాలో జరిగిన నిర్బంధాలు, హత్యలు దాడులు, దౌర్జన్యాలు ఎదుర్కోవడంలో కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించడంలో బుచ్చి రాములు పాత్ర మర్వలేనీదన్నారు.పేద కుటుంబాల నుంచి వచ్చిన కార్యకర్తలను నాయకులుగా తయారు చేయటంలో, కుటుంబాల పట్ల శ్రద్ధ పెట్టడం లో బుచ్చిరాములు ముఖ్య పాత్ర వహించాడన్నారు. మారుతున్న రాజకీయా పరిస్థితులు, మతోన్మాద ఉదారవాద విధానాలు ముందుకు వస్తున్న సందర్భంలో బుచ్చి రాములు లేకపోవడం పార్టీకి నష్టమని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కార్మిక కర్షక, ఐక్య పోరాటాలు చేసి కేంద్రము లో ఉన్న బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన పుడే బుచ్చి రాములు ఆశయాలు సాధించిన వారౌవుతామని పేర్కొన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, పార్టీ జిల్లా కమిటి సభ్యులు జె.నరసింహారావు, వేల్పుల వెంకన్న, పార్టీ వన్‌టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పిడమర్తిఅశోక్, నందిపాటి సతీష్, యాతాకుల ప్రవీణ్, పిండిగ గోపి, మనోజ్, రవి పాల్గొన్నారు.

బీమారంగంలో విదేశీ పెట్టుబడులను వ్యతిరేకించండి

నవతెలంగాణ-కోదాడ టౌన్

కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులను 100 శాతానికి పెంచే ప్రతిపాదికను వెంటనే విరమించుకోవాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకొని భారతదేశ బీమా మార్కెట్ పై విదేశీ కంపెనీల పెత్తనం ఉండకూడదని డిమాండ్ చేశారు. భీమా ప్రీమియంపై జిఎస్టి ఎత్తివేయాలని ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు విజయ శంకర్, బి కన్నయ్య, శ్రీనివాస్,సువర్ణ రాణి, కరుణ, రవికుమార్, సందీప్, శ్రీనివాస్, శివ, ఉపేందర్, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడ టౌన్



సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై సందేశాత్మకమైన లఘు చిత్రం నిర్మించడం అభినందనీయమని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో అయ్యప్ప స్వామి దేవాలయం నందు టార్గెట్ (ది పోలీస్ గేమ్) చిత్ర బృందం సభ్యులంతా కలిసి ఆలయం నందు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి చిత్రాన్ని తెరా సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపకులు వేముల వెంకటేశ్వర్లు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శకుడు తిరుప్ ఏర్పుల సమాజాన్ని చైతన్య పరిచే చిత్రాలు నిర్మించి అందరి మెప్పు పొందుతున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్‌గా శ్రీరంగం శ్రీనివాస్, సైమా, వేముల వెంకటేశ్వర్లు, చింతాబాబు మాదిగ, పంది తిరపయ్య, పులి నాగులు, మహమ్మద్ రఫీక్, దొంగరి వెంకటేశ్వర్లు, దేవరకొండ రమేష్, సంపేట వెంకట్, అంకతి రవి తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన శిలాఫలకం ధ్వంసం

నవతెలంగాణ- త్రిపురారం

బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన కోసం ఎమ్మెల్యే హోదాలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేత ఆవిష్కరించిన శంకుస్థాపన శిలాఫలకంను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి పగులకొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాగడప నుండి కాపువారి గూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసి శంకుస్థాపన చేసిన శిలాఫలకం ను రాగడప ప్రధాన కూడలి లో ఉన్న దాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ మండల నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకటా చారి, జంగిలి శ్రీనివాసు, శిరస వాడ పెద వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సైదులు, రేవూరి కోటయ్య, ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ శిలాఫలకాలు ధ్వంసం చేయడం వల్ల మండలంలో ఏం మెసేజ్ ఇవ్వదలుచుకున్నారు అని ఈ సాహసానికి పాల్పడిన ఎంతటి వారైనా వదిలేయలేదు లేదని ఇలాంటి చర్యలు మానుకోవాలని లేకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం త్రిపురారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు బీ ఆర్ ఎస్ నాయకులు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి లింగాలుకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరుడు రామ్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు కాలం రవీందర్ రెడ్డి అందజేశారు .ఈ కార్యక్రమంలో నడిగోటిశేఖర్ సింగం నరసింహ జక్కలి పరమేష్ ముక్కాముల సైదులు ముప్పిడి రవి ముప్పిడి స్వామి ముప్పిడి శంకర్ జక్కలి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి 28 వరకు సదరం క్యాంపులు

- జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో సదరం క్యాంపులో ఫిబ్రవరి 2025 కు సంబంధించి , ఇదివరకే స్లాట్ బుక్ చేసుకున్న వారు ఫిబ్రవరి 6, 2025వ రోజున రెన్యూవల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సదరం క్యాంపులకు హాజరుకావాలని మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి టి నాగిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 12వ తేదీన ఆర్థోపెడిక్ శరీరం లోపం కొత్తవి 50, రెన్యువల్ 20, వినికిడి లోపం,. ఫిబ్రవరి 18వ తేదీన ఆర్తోపెడిక్ లోపం ఏమీ లేవు, వినికిడి లోపం కొత్తవి 40 , రెన్యువల్ 10, ఫిబ్రవరి 19వ తేదీన ఆర్థోపెడిక్ శరీరక లోపం కొత్తవి 50, రెన్యువల్ 20, ఫిబ్రవరి 21వ తేదీన ఆర్థోపెడిక్ లోపం కొత్త 50, రెన్యువల్ 20, ఫిబ్రవరి 22వ తేదీన మానసిక రుగ్మత కొత్తవి 40, రెన్యూవల్ 10, ఫిబ్రవరి 25వ తేదీన ఆర్థోపెడిక్ శారీరక లోపం కొత్తవి 50, రెన్యువల్ 20, ఫిబ్రవరి 28వ తేదీన కంటి లోపం కొత్తవి 30, రెన్యువల్ 10 కి సంబంధించిన వారు ఆయా తేదీలలో హాజరుకావాలని సూచించారు. మోకాళ్ళ నొప్పులు, వంటి నొప్పులు, ముసలితనంతో బాధపడుతున్న వారు, గుండె, కిడ్నీ, లివర్, క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, ఇతర దీర్ఘకాల రోగాలు ఉన్నవారు సదరం క్యాంపుకు దరఖాస్తు చేసుకోవద్దని సూచించారు. మీసేవ కేంద్రంలో బుక్ చేసుకొని మెసేజ్ వచ్చిన వారు మాత్రమే ఏరియా హాస్పిటల్ భువనగిరీ ధ్రువీకరణ పత్రాలతో అనగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, డాక్టర్ రిపోర్టులు తీసుకొని సదర క్యాంపుకు హాజరుకావాలని కోరారు. సంబంధిత డాక్టర్లు పర్యవేక్షించి, వికలత్వ శాతాన్ని నిర్ధారించి, సదరం సర్టిఫికెట్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఒకవేళ డాక్టర్ అందుబాటులో లేనియెడల ఆ రోజు జరిగే సదరం క్యాంపు రద్దు చేయబడనున్నట్లు తెలిపారు.

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

- మిర్యాలగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేశ్



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచెయి చూపిందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ డబ్బికార్ మల్లేశ్ ఆరోపించారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన రాగిరెడ్డి వీరారెడ్డి భవనంలో నిర్వహించారు. అనంతరం ఆయన ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్‌తో కలిసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి విద్యారంగానికి మొండిచేయి చూపిందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికరణ లోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానం పై ఉన్న శ్రద్ధ విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించడంలో లేదన్నారు. తక్షణమే పున పరిశీలించి విద్యారంగానికి కొఠారి కమిషన్ చెప్పిన విధంగా కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న జిల్లా కమిటీ సభ్యులు వీరన్న సంపత్ మిర్యాలగూడ మండల కార్యదర్శి మణి నాయకులు అనిల్, అఖిల్, శివ, బన్నీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆర్టిజన్ కన్వర్షన్ న్యాయమైన పోరాటం

- 20 నచలో విద్యుత్ సౌధ"ముట్టడి.
- తెలంగాణ యాక్షన్ కమిటీ జేఏసీ చైర్మెన్ కే.ఈశ్వరరావు

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్కో డిస్కాంలో ఉన్న 20 వేల మంది ఆర్టిజన్స్ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం న్యాయమైనదని, హక్కుల సాధనకోసం ఈ నెల20న చలో విద్యుత్ సౌధముట్టడి చేపట్టనున్నట్లు .తెలంగాణ యాక్షన్ కమిటీ జేఏసీ చైర్మెన్ కే.ఈశ్వరరావు పేర్కొన్నారు. ఆర్టిజన్ కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా మూడు నుంచి 13 వరకు బస్సు యాత్ర చేపట్టారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జాత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాన్స్‌కో, జెన్కో డిస్కంలో పనిచేస్తున్న వారికి కన్వెర్టర్ చేయటం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థిక భారం పడదని ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మంది ఆర్టిజన్స్ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన చేయందన్నారు. ఆర్టిజన్ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మనవి చేశారు. పోరాటాల పురటిగడ్డ అయినా నల్లగొండ స్ఫూర్తితో . ఈ కన్వర్టర్ సాధనకోసం ప్రత్యక్ష పోరాటానికైనా సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు .స్టాండింగ్ ఆర్డర్స్ అమలుస్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం 5 సం?రాలు పూర్తిచేసుకొన్న ప్రతీ ఆర్టిజన్‌లకు ఇంక్రిమెంటు, గ్రేడ్ ప్రమోషన్ కూడా ఇవ్వాలి కానీ ఇంత వరకూ ఏదీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ కన్వర్షన్ సంతకాలు చేసిన పెద్ద సంఘాల నాయకులు ఇంత వరకూ ఎందుకు ఇప్పించలేక పోయారనేది సమాధానం చెప్పాలన్నారు.ప్రజలు..? తాము లేకుండా ఈ విద్యుత్ సంస్థలో ఏమీ జరగదని గప్పాలు కొట్టారుకదా! కనీసం ఇంక్రిమెంట్స్ కూడా ఇప్పించలేక పోయారు..? జేఏసీ. దుకాణం వల్లే ఇంక్రిమెంట్లు ఆగిపోయాయనడంలో ఎంత వరకు నిజం వుందో ఆర్టిజన్స్ అందరూ గ్రహించాలని సూచించారు. వాటిపై ఇప్పుడు ట్రాన్స్‌కోలో చర్చ ప్రారంభమైందన్నారు. కన్వర్షనా లేక స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం గ్రేడ్‌చేంజ్, ఇంక్రిమెంట్లు యివ్వటమా..? ఇది జరుగుతున్న చర్చ. జేఏసీగా మా డిమాండ్ మాత్రం కన్వర్షనే చేయాలన్నారు. కానీ తెలంగాణ ఇంక్రిమెంట్స్, గ్రేడ్ ఛేంజ్ ఇంక్రిమెంట్లతోసహా 16 నెలల ఎరియర్స్ కూడా ఇవ్వాల్సి ఉందన్నారు. అట్లా ఇస్తే ఒక్కొక్క ఆర్టిజన్‌కి సుమారు రూ.50 నుండి 60 వేలు ఎరియర్స్ రూపంలో చెల్లించాలన్నారు. దీనిపై కూడా ఏవిధమైనటువంటి చర్చకూడా తేవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందర్నీ కన్వర్షన్ చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని అన్ని వర్గాలను కూడగొట్టుకొని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ బస్సు జాతా కార్యక్రమంలో కన్వీనర్ ఎంఏ వజీర్,వెంకట్ నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, చంద్రారెడ్డి చింత ఎల్లయ్య పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

నవతెలంగాణ-చౌటుప్పల్



కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించుకుండా విస్మరించారని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, తీగుళ్ల శ్రీనివాస్‌లు విమర్శించారు. మంగళవారం పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై ఆ సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొటారి కమిషన్ ప్రకారం కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పదిశాతం నిధులు, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని చెబుతుందని తెలిపారు. బీజేపీ బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. అరకొర నిధులు విద్యారంగానికి ఏ మాత్రం సరిపోవన్నారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ఒక్క రూపాయి కూడా విడుదలచేయకుండా రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందన్నారు. విద్యను పూర్తిగా కాషాయీకరణ, ప్రయివేటీకరణ చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బుర్రె రాజు, పల్లె శివకుమార్, మండల ఉపాధ్యక్షులు వరుణ్, నాయకులు విక్రమ్, శివ, శివాని, స్వాతి పాల్గొన్నారు.

రెండవ రోజు నామినేషన్ నిల్

నవ తెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి రెండవ రోజైన మంగళవారం(4.2.2025) ఏలాంటి నామినేషన్లు దాఖలు కాలేదు. అని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు.